కామెడీ కథ

# జ్ఞానోదయం

''నాయనలారా! ఈ సృష్టిలో ఉన్న సకల ప్రాణుల్లో మానవ జన్మ ఉత్తమమైంది. అలాగే ఈ జీవితం కూడా పరిమితమైనది. అనగా అశాశ్వతమైనది. ఈ అశాశ్వతమైన జీవితానికి శాశ్వతమైన పరమార్థం దొరకాలంటే మనం కొన్ని పుణ్యకార్యాలు చేయాల్సివుంటుంది. 'పరోపకారం మిదం శరీరం' అన్నారు పెద్దలు. అంటే మీకోసం మీరు బతకడంతో సరిపెట్టుకోక ఈ జీవితాన్ని పరులకోసం కూడా ఉపయోగించడం నేర్చుకోండి.''

స్వాములవారు ఉపన్యాసం ముగించారు.

అంతవరకూ గుంపులుగా పోగై ఉపన్యాసం విన్న జనాలు స్వాములవారికి జైకొట్టారు. ఆ గుంపులో గోవిందరావు కూడా ఉన్నాడు.

స్వామీజీ ఉపన్యాసం ఎవరినెట్లా ప్రభావితం చేసిందో తెలీదు కానీ గోవిందరావు మనసు మాత్రం పూర్తిగా మారిపోయింది. కానీ ఓ ధర్మసందేహం మిగిలిపోయింది. అది తీర్చుకోవడానికి నెమ్మదిగా స్వామీజీని సమీపించాడు గోవిందరావు.

''స్వామీ'' వినయంగా పిలిచాడు గోవిందరావు.

''ఏమిటి నాయనా!'' అన్నట్టు చూశారు స్వాములవారు.

''మీరు పరుల కోసం బతకమన్నారు. అంటే ఏమిటి స్వామీ?''

''నీకు చేతనైనంతలో ఇతరులకు సాయం చెయ్యి నాయనా.. అదొక పుణ్యకార్యంలా భావించి నీ.జీవితం చరితార్థం చేసుకో.''

''అయితే నాకో సందేహం స్వామీ... ఇతరులకి సహాయం చెయ్యమన్నారు కదా- అంటే వాళ్లు అడిగితేనే సాయం చెయ్యాలా? వారు అడక్కపోయినా నేనే వెళ్లి సహాయం చెయ్యవచ్చునంటారా?''

స్వాములవారు చిరునవ్వు నవ్వారు..

''అడక్కపోయినా సహాయం చేసేవాడు ఉత్తముడు. అడిగినా సాయం చెయ్యనివాడు అధముడు నాయనా!''

గోవిందరావు స్వాములవారి దగ్గరకొచ్చి చిన్నగా అన్నాడు. ''నేనిదివరకు తెలిసి కొన్ని, తెలీక కొన్ని, తప్పనిసరై కొన్ని, పాపాలు చెయ్యాల్సొచ్చింది స్వామీ. ఇప్పుడీ పరోపకార పుణ్యం వలన ఆ పాపాలన్నీ పోతాయంటారా?''

''పోతాయి నాయనా! నువ్వు పోయే నాటికి నీకు పుణ్యఫలమే కానీ పాపఫలం అంటదు.''

''నిజంగానా స్వామీ! అయితే భక్త తుకారాం సినిమాలోలాగా నా చివరి రోజుల్లో ఆకాశంలోంచి ఓ దివ్యరథం వచ్చి నన్ను స్వర్గానికి తీసుకెడుతుందన్నమాట. ఇహ చూస్కోండి స్వామీ నా తడాఖా... నా జీవితాన్ని పరోపకారానికే అంకితం చేస్తా. నన్నాశీర్వదించండి స్వామీ'' గోవిందరావు స్వామీజీ కాళ్లకి దణ్ణం పెట్టాడు.

''శుభం! వెళ్లిరా నాయనా...''

★ ★ ★

''సుబ్బలక్ష్మీ... ఓ సుబ్బులూ... మైడియర్ సుబ్బూ... ఎక్కడున్నావ్?'' ఇంటికొస్తూనే భార్యని కేకేశాడు గోవిందరావు.

''అబ్బా... ఏమిటండీ ఎందుకంత కంగారుగా ఎగురుతున్నారు? నిన్న మీరు తిన్న వంకాయ హల్వా కడుపులోగానీ గడబిడ చేస్తోందా?''

''ఛ..ఛ.. అది కాదు.. ఓ వ్రతం పట్టానోయ్. ఎంతైనా భార్యామణి అంటే అర్ధశరీరం కదా! అందుకని ముందు నీకే చెబ్దామని.''

''వ్రతమా.. ఏం వ్రతం సారూ! వరలక్ష్మీ వ్రతమా, మంగళ వారాలనోము కాదుకదా!''

''అవన్నీ మీ ఆడవాళ్ల వ్రతాలు.. నాది మాత్రం పరోపకార వ్రతం- అంటే ఇతరులకి సహాయం చెయ్యడం అన్నమాట.''

సుబ్బలక్ష్మి ముఖం మతాబులా వెలిగిపోయింది.

''అంటే రేపట్నుంచి నాకు వంటా వార్పూలో సాయం చేస్తారన్నమాట'' ఆనందంగా అన్నది సుబ్బలక్ష్మి.

''ఛ నీక్కాదోయ్.. పరులకి- అంటే పరాయి వాళ్లకి మాత్రమే సాయం చెయ్యమని చెప్పారు స్వామీజీ.''

సుబ్బలక్ష్మికి కోపమొచ్చింది. విసురుగా లేచింది. ''హుం.. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికెగిరిందట. అలా వుంది మీ వరస'' మూతి ముప్పై వంకర్లు తిప్పి వంటింట్లోకెళ్లిపోయింది.

★ ★ ★

పొద్దున్నే ఏదో గొడవలా వినిపిస్తే మెళకువ వచ్చింది గోవిందరావుకి.

సుబ్బలక్ష్మి పాలవాడితో దెబ్బలాడుతోంది. మంచం మీద నుండి లేవకుండానే గోవిందరావు ఆ గొడవేమిటో వినసాగాడు.

'గేదె తప్పిపోతే ఇంకెక్కడైనా కొనితెచ్చి పాలు పొయ్యాలి. అంతేగానీ అలా చెప్పాపెట్టకుండా పాలు పొయ్యడం మానేస్తే మేమేమవ్వాలి?'' సుబ్బలక్ష్మి కంఠం కంచులా మోగుతోంది.

''ఏమోనమ్మా అంత ఆలోచన రాలేదు. అసలే రోజుకి పది లీటర్ల పాలిచ్చే పాడిగేదె పోయిందని మేం బాధపడుతుంటే ఇయ్యన్నీ ఎలా గుర్తుంటాయమ్మా? ఇవాళ కూడా గేదె దొరకలేదు. మళ్లీ మీరు కంగారుపడతారని ఈ ఇషయం చెప్పడానికొచ్చా'' పాలవాడి సంజాయిషీ.

గోవిందరావు మంచం మీంచి లేచివచ్చాడు.

''ఏమిటి వెంకటేశ్వర్లూ గొడవ?'' అన్నాడు మామూలుగా.

''మా గేదె పోయింది సార్. ఎప్పటిలాగే మేత కోసమని వదిలాను. అదే తిరిగొస్తుందిలే అనుకున్నాగానీ ఎటు పోయిందో ఇంతవరకూ దొరకలేదు. ఆ సంగతి చెప్పి పోదామని వస్తే అమ్మగారేమో కోప్పడుతున్నారు.''

గోవిందరావుకి తన పరోపకార వ్రతం గుర్తొచ్చింది.

''మీ గేదె గుర్తులు చెప్పు. పోనీ నేను కూడా వెతుకుతాను'' అన్నాడు గోవిందరావు.

''ఏంటి సార్ మీరు మా గేదెని వెదికిపెడతారా?'' నమ్మలేనట్టుగా అన్నాడు పాలవాడు.

''అవునయ్యా... మనిషన్నాక తోటి మనిషికి ఆమాత్రం సాయం చేయకపోతే ఎలా? ఇంతకీ మీ గేదె ఏ రంగులో వుంటుంది. దాన్ని గుర్తుపట్టి మీ గేదేనని చెప్పడానికి ఏవైనా ఆధారాలు చెప్పు మరి.''

'గేదెలన్నాక అన్నీ నలుపురంగులోనే వుంటాయిగానీ మా గేదె కొంచెం బూడిద రంగులో వుంటుంది సార్.''

గోవిందరావు ఆ పాయింట్ నోట్‌బుక్‌లో రాసుకున్నాడు.

''మరి ఇదొకటే చాలదయ్యా. ఇంకో గుర్తు చెప్పు. అన్నట్టు మీ గేదె తోక ఎంత పొడుగుంటుంది... సుమారు మూడు అడుగులుం

టుందా?''

పాలవాడొకసారి బుర్ర గోక్కుని ''ఉం చ్చు సార్'' అన్నాడు.

''ఆ తోకని లాగి కొలిస్తే అది మూడడుగుల పొడవుంటే పాలవాడు చెప్పిన రెండో గుర్తు కూడా సరిపోయిందో లేదో చూడవచ్చు'' అనుకుని జేబులోంచి తోక చివర పట్టుకొని టేపుతో కొలిచాడు. సుమారుగా మూడడుగుల కొలత సరిపోయింది.



''మరి చుట్టుకొలత?''

''అంటే ఏంటి సార్?''

''ఆదేనయ్యా మీ గేదె తోక చు కొలత సుమారు ఎంతుంటుంది. ఓ అయిదు ం.మీ వేసుకోనా?''

పాలవాడు అయోమయంగా తలూపా .

ఆ పాయింట్ కూడా పుస్తకంలో నో వేసుకున్నాడు గోవిందరావు.

''సార్ ఇంకో సంగతండి. మా గే చాలా మంచిది సార్. ఎవరిమీదా కొమ్ము విస . ఎవరినీ పొడవదు.''

''వెరీగుడ్... పాపం చాలా మంచిదన్న ాట'' ఆ పాయింట్ కూడా రాసుకున్నాడు గోవి రావు.

''చూడవోయ్ వెంకటేశ్వర్లూ నువ్వు మనూరికి ఉత్తరం దిక్కున వెదుకు. నేను దక్షిణ క్కున వెతుకుతా.''

''అలాగేనండీ'' వినయంగా అంటూ వెళ్లిపోయాడు పాలవాడు.

ఆఫీసుకి సెలవుచీటీ రాసిపడేసి గేదెని వెదకడం కోసం బయలుదేరాడు గోవిందరావు.

ఊరి శివార్లలో ఓ పొలంగట్టు మీద హాయిగా పడుకుని విశ్రాంతి తీసుకుంటోంది ఓ గేదె. గడ్డి నెమరేస్తూ అరమోడ్పు కన్నులతో అలౌకిక ఆనందం అనుభవిస్తోంది.

గోవిందరావు జాగ్రత్తగా పరిశీలించాడు.

బూడిద రంగులో నిగనిగా మెరిసిపోతూ కనిపించింది.

వెంటనే దాని తోక చూశాడు గోవిందరావు. అది తోకని వెనక్కి తిప్పి, మీద వాలిన ఈగలని తోలుకుంటోంది.

ఆదుర్తి బాల

ఇక తోక చుట్టుకొలత కూడా కొలిస్తే చాలు తన పని పూర్తయినట్టే. టేపుతో తోక చుట్టూ చుట్టి ఆ కొలత తీసుకున్నాడు. అది ఖచ్చితంగా అయిదు సెం.మీ వుంది. గోవిందరావు పట్టలేని సంతోషంతో ''యురేకా'' అని అరిచాడు.

అంతే....

అప్పటివరకూ నిర్లిప్తంగా పడుకున్న గేదె ఒక్కసారిగా బెదిరిపోయింది. లేచి నుంచుంది. వెనక కాలితో గోవిందరావుని బలంగా తన్నింది. వారం రోజులు హాస్పిటల్‌లో వుంచారు గోవిందరావుని.

''సార్ మా గేదెని వెదికిచ్చినందుకు చాలా సంతోషం సార్. మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలీటంలేదు'' గోవిందరావుని పరామర్శించడానికి వచ్చిన పాలవాడు కృతజ్ఞతగా అన్నాడు.

''ఏమయ్యా వెంకటేశ్వర్లూ! మీ గేదె చాలా మంచిది. ఎవర్నీ పొడవదన్నావ్. మరి నన్నెందు

కయ్యా తన్నింది?'' కోపంగా అన్నాడు గోవిందరావు.

''మా గేదెకి పొడిచే అలవాటు లేదన్నానుగానీ తన్నే అలవాటు లేదని చెప్పలేదు కదుసార్'' అన్నాడు వెంకటేశ్వర్లు అమాయకంగా.

''పోన్లెండి. ఈ దెబ్బలదేముందీ, ఇవాళ కాకపోతే రేపు తగ్గిపోతాయ్. కానీ మీరు చేసిన సాయం కలకాలం ఉండిపోతుంది'' ఓదార్చింది సుబ్బలక్ష్మి.

ఒకరికి సహాయం చేశానన్న తృప్తితో దెబ్బల బాధ మర్చిపోయాడు గోవిందరావు.

★ ★ ★

ఆఫీసుకెళ్లడానికి తయారై బాల్కనీలో నిలబడ్డాడు గోవిందరావు.

అప్పటికే ఎండ చిరచిరలాడుతూ చిరాకు పుట్టిస్తోంది.

## కళ్లు తెరిచిన మనీషా

**ఇకపై కథ నచ్చితేనే నటిస్తానంటోంది నేపాలీ భామ మనీషా కొయిరాలా. ఈమధ్య దర్శకుడు జగ్‌మోహన్ ముంద్రా చిత్రం 'రెడ్‌లైట్'కి సైన్ చేసిందామె. ఈ సినిమా కథ నాకు బాగా నచ్చింది, అందుకే ఒప్పుకున్నానంటోం దామె. ఇప్పటికైనా కళ్లు తెరిచినందుకు సంతోషం.**




సరిగ్గా ఆ వీధి చివర డాబా ఇంట్లోంచి బయటికొచ్చింది రెండు జళ్ళ సీత లాంటి ఓ అమ్మాయి. గబగబా నడుస్తూ వెళుతోంది. బహుశా కాలేజీకి లేటైపోతుం దేమోనన్న భయం వలన కాబోలు టెన్షన్‌గా ఉన్నట్టు కనిపిస్తోంది.

ఆ అమ్మాయిని చూడగానే ఫ్లాష్...ఫ్లాష్ అన్నట్టుగా ఓ ఐడియా వచ్చింది గోవిందరావుకి.

గబగబా స్కూటర్ బయటికి తీశాడు. ఆ అమ్మాయిని తన స్కూటర్ మీద తీసుకెళ్లి కాలేజీ దగ్గర దింపాలనుకున్నాడు.

''చూడండి మిస్... మీరిలా కష్టపడు నడవడం ఏం బాగాలేదు. మిమ్మల్ని కాలేజీ దగ్గర డ్రాప్ చేస్తా'' నవ్వుతూ అన్నాడు గోవిందరావు.

''నో...థాంక్స్'' గోవిందరావు వంక ఓసారి చూసి ఆ అమ్మాయి మళ్లీ నడవడం మొదలుపెట్టింది.




''అబ్బే.. అలాగంటే కుదరదు. ఎలాగైనా మీరీ పూట నా సాయం పొందాల్సిందే'' అంటూ ఆమె దారికి అడ్డంగా స్కూటర్ నిలిపాడు గోవిందరావు.

''చూడండి మిస్టర్. మీరిలా రోడ్డుమీద అమ్మాయిని అల్లరి పెడుతున్నారని అరచి గోలచేస్తే అందరూ వచ్చి మీకు దేహశుద్ధి చేస్తారు. మీకు సన్మానం జరగకముందే మర్యాదగా అడ్డుతప్పుకుని నన్ను పోనివ్వండి'' ఆ అమ్మాయి కటువుగా అనగానే గోవిందరావుకి తలకొట్టేసినంత పనైంది.

''ఛీ...ఈ లోకమే అంత. మంచివాడిని ఎవరూ అర్థం చేసుకోరు'' అనుకుంటూ వెళ్లిపోయాడు గోవిందరావు.

అతని అంతర్యం అర్థం చేసుకోలేని ఆ అమ్మాయి మాత్రం ''ఛీ పాడు. ఏం మగాళ్లో. ఒంటరిగా ఆడపిల్ల కనిపిస్తే మాత్రం ఏదో సాయం చేసే నెపంతో హీరో పోజులు కొడతారు'' అనుకుంటూ వెళ్లిపోయింది.

దూరంగా నుంచుని ఇదంతా గమనించిన సుబ్బలక్ష్మి ఓ నిట్టూర్పు విడిచి ఇంటి లోపలికెళ్లింది.

★ ★ ★

ఆఫీసులో కూడా కుదురుగా ఉండలేకపోయాడు గోవిందరావు. ఎవరికి ఎలా సాయం చెయ్యాలా అని తెగ ఆలోచిస్తూ కూర్చున్నాడు.

అతని కొలీగ్, వర్ధమాన కవినని చెప్పుకునే మన్మథరావు వచ్చాడు. తన దైన కవితాధోరణిలో పలకరించాడు గోవిందరావుని.

''ఏమిటోయ్ గోవిందం, ఎందుకోయ్ విచారం, బాగులేదా గ్రహచారం''

''అః...నా గ్రహచారమే బాగులేదు. నా మంచితనాన్ని అందరూ అర్థం చేసుకోవడం లేదు'' అంటూ పొద్దున్న జరిగిన సంఘటన చెప్పి అన్నాడు. ''ఇందులో నా తప్పేముంది మన్మథం? నేనా అమ్మాయిని కాలేజీ దగ్గర దింపాలనుకోవడం తప్పా? మరెందుకు ఆ అమ్మాయి నన్ను అపార్థం చేసుకుంది.''

మన్మథరావు వేదాంతిలా నవ్వాడు.

''ఈ లోకమే అంత, దాని తీరే వింత, మందు కొడితే కొంత, వదులునులే ఈ చింత'' అంటూ ఏదో చెప్పబో

యాడు.

"ఛీ...ఛీ...నేనేదో నా బాధ వెళ్లబోసుక టే మందు కొట్టమంటావా? నాకు నీ కవిత్వ గా వద్దూ, నీ బోడి సలహాలూ వద్దు'' అం గా దణ్ణం పెట్టాడు గోవిందరావు.

ఇంతలో ఆనందరావు వచ్చాడక్కడికి. ఆ ంద రావు పరమ బద్ధకస్తుడు పనిదగ్గర. సాధార గా తన పని పక్కవాళ్లకిస్తూ వాళ్లచేత చేయించ ం టాడు.

"ఏమిటోయ్ గోవిందం. నువ్వేదో ప కారం చేస్తావని పంతం పట్టావుట'' అన్నాడు ం దరావు.

"అవునురా ఆనందం. ఈ జీవిత పరమ మే మిటో తెలుసుకున్నా. ఒకరికి ఇంత సాయం స్తే ఆదే పరలోకంలో మన పెట్టుబడి అని స్వా జీ చెప్పార్లే''

"నిజంగా నువు గొప్పవాడివి బాసు. ఓ ంచి బుద్ధి పుట్టడానికి కూడా పూర్వజన్మ సు తం ఉండాలంటారు. అందరూ నీలా మారి ంటే మారగలరా చెప్పు'' గోవిందరావుని ఉబ్బే డు ఆనందరావు.

"ఔను నిజమే. నీకేం సాయం కావాలన్నా ప్పు బ్రదర్. ఏం సంకోచించకు'' అన్నాడు గ ంద రావు.

"కొండంత అండగ, గోవిందం ఉ గ, బతుకే ఓ పండుగ'' మళ్లీ కవిత అందుకు న్నాడు మన్మథరావు.

అలా ఆఫీసులో ఒక్కొక్కళ్ళే వచ్చి పొ ుడు తుంటే గోవిందరావు మనసు గాల్లో తేలిపోం ంది.

ఆ మర్నాడు-

"బాసూ నా అర్జంటు ఫైల్స్ కాస్త చూసి ట్టు. నేనలా ఓ దమ్ముణాగి వస్తాను'' అన్నాడు ంద రావు ఓ ఫైళ్లగుట్ట తెచ్చి గోవిందరావు టేబు ుద పెట్టి.

"ఓహ్...అదెంత భాగ్యం వెళ్లిరా య్ మిత్రమా'' అన్నాడు గోవిందరావు.

"గోవిందరావుగారూ ఈ నాలుగు లె ర్సు కాస్త టైపు చేసి పెట్టరూ'' వయ్యారంగా ంది టైపిస్ట్ భామ.

"తప్పకుండా మేడమ్''

తన పని గోవిందరావుకి అప్పగించి తన ండ్ బ్యాగ్‌లోంచి ఓ నవల తీసుకొని చదువుకో ంది భామ.

తన పనే కాక అందరి పనులూ చేస్తు డంతో గోవిందరావుకి తీరిక ఉండడం లేదు. ఎంత పనిచేసినా పని తరిగినట్టే ఉండడం లేదు.

అతని మిత్రులు మాత్రం ఒకళ్లు కాంటిన్ లోనూ, కొందరు కబుర్లతోనూ కాలక్షేపం చేస్తున్నారు.


సరిగా అయిదు కొట్టడంతో అందరూ గోవిందరావుని ఓసారి పొగిడి చల్లగా జారుకుంటున్నారు.

పాపం గోవిందరావు మాత్రం ఇంకా రెండుగంటలు ఎక్కువ పని చేసి అలిసిపోతున్నాడు.

భర్త రోజూ లేటుగా ఇంటికి వస్తుంటే సుబ్బలక్ష్మికి కోపం వస్తోంది. గోవిందరావు పగలంతా కష్టపడి అలసిపోయి ఇంటికి వస్తాడు. రాగానే స్నానం చేసి భోంచేసి గుర్రుపెట్టి నిద్రపోతాడు.

ఇదివరకటిలాగా సుబ్బలక్ష్మితో సరసాలాడటం లేదు. ఓ ముద్దూ ముచ్చటా లేదు.

సుబ్బలక్ష్మి భరించలేకపోయింది.



ఇక తను ఊరుకుంటే లాభం లేదనీ, గోవిందరావుకి క్లాస్ తీసుకోకపోతే కొన్నాళ్లకతడు ఏ టైప్ మిషనులాగానో మారిపోతాడని భయమేసింది. అందుకే ఓ ఆదివారం సాయంత్రం అతడికిష్టమైన ఉల్లి పకోడీ చేసి ఒక్కో పకోడీ అతడి నోటికందిస్తూ ఒక్కొక్క ధర్మసూత్రం చెప్పసాగింది.

"చూడండీ.. ధర్మం వేరు, సూక్ష్మం వేరు. మొదటగా మీరిది గ్రహించుకోండి. అబద్ధం ఆడకూడదన్న పెద్దలే ప్రాణ, మాన, విత్తములందు అబద్ధమాడవచ్చని చెప్పారు.

అదే ధర్మసూక్ష్మమంటే. అలాగే దానం చెయ్యడం మంచిదన్న పెద్దలే అపాత్రదానాలు చెయ్యకూడదన్నారు.

తోటివారికి సాయం చెయ్యడంలో తప్పులేదు. కానీ మీరు వాళ్లకి అవసరం లేకపోయినా సాయం చేస్తూ పోతే ప్రతివాళ్లూ మిమ్మల్ని ఉపయోగించుకోవాలని చూస్తారు.

అందువల్ల ఎదుటివారు బద్ధకస్తులుగా మారే ప్రమాదమే కాక విలువైన మీ సమయం కూడా వృథా అయిపోతుంది.

## దశ తిరిగేనా?

**దూసుకుపోయే తత్వమున్న గ్లామరస్ హీరోయిన్ ఊర్మిళ, రాంగోపాల్ వర్మకి దూరమయ్యాక ఆఫర్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తోంది. రాంగోపాల్‌వర్మ సినిమాలో నటించి ఎలాగైనా జాతీయ అవార్డు సాధించాలన్న ఆమె ఆశ అడియాసే అయింది. అయితే చంద్రప్రకాష్ ద్వివేది నిర్మించే 'పింజర్' చిత్రంలో ఆమె కీలకమైన పాత్రని పోషిస్తోంది. దేశభక్తి ప్రేరేపితమైన ఈ సినిమా అయినా ఊర్మిళ ఫేమ్‌ని మారుస్తుందేమో చూడాలి.**

అసలు అపాత్రదానాలు, అర్థంలేని త్యాగాల వల్ల మేలుకన్నా కీడే ఎక్కువ జరుగుతుంది. మీకసలు ఓ విషయం తెలుసా- ఈరోజుల్లో ఎవరైనా ఎదుటి మనిషి వల్ల ప్రయోజనముంటేనే ప్రేమిస్తారు. అలాటి స్వార్థపరులకి సాయం చేస్తే పుణ్యం కాదు, వాళ్ల స్వార్థగుణం పెంచడానికి తోడ్పడుతున్నందుకు మీకు పాపం వస్తుంది'' ఆఖరు పకోడీ అందిస్తూ అన్నది సుబ్బలక్ష్మి.

గోవిందరావుకి జ్ఞానోదయమైంది.

✪